నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 పేజీలు 9





## జూబ్లీహిల్స్‌లో...
# భారీ అగ్నిప్రమాదం

### ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: నగరంలోని జూబ్లీహిల్స్ పరిధిలో గల మెట్రో పిల్లర్ నెంబర్ 1627 సమీపంలో ఉన్న 'మంగళ్య మంగళ గౌరీ' బట్టల షాపులో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో దుకాణం పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న వెంటనే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులకు ఆదేశాలు: ప్రమాద తీవ్రతను గమనించిన ఎమ్మెల్యే, వెంటనే నగర హైడ్రా కమిషనర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఫైర్ సిబ్బందితో మాట్లాడి సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. సిబ్బందికి అభినందనలు: ప్రాణనష్టం జరగకుండా మంటలను అదుపులోకి తీసుకువచ్చిన అగ్నిమాపక సిబ్బంది సమయస్ఫూర్తిని ఆయన అభినందించారు. ముందస్తు జాగ్రత్తలు: ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాణిజ్య సముదాయాలలో విద్యుత్ వ్యవస్థలను తరచుగా తనిఖీ చేయాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి



ప్రమాదాలు పునరావృతం కాకుండా యజమానులు జాగ్రత్త వహించాలని కోరారు. ప్రజలు కూడా విద్యుత్ పరికరాల వినియోగంలో అప్రమత్తంగా ఉండి అగ్నిప్రమాదాల నివారణకు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

## ఫేజ్ జూనియర్ కళాశాలను
# సందర్శించిన కలెక్టర్

### పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు : కలెక్టర్ హరిచందన దాసరి



సిటీ బ్యూరో,వేంజర్ న్యూస్ః ఇంటర్మీడియేట్ పరీక్షల నేపథ్యంలో జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష నిర్వహణ సందర్భంగా బంజారహిల్స్‌లోని ఫేజ్ జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, విద్యార్థులు రాస్తున్న పరీక్ష గదులను ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణకై 217 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటి సంవత్సరంలో 81,898 మంది, రెండో సంవత్సరంలో 93,373 మంది మొత్తం కల్పి 1,75,271 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆమె తెలపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేవిధంగా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు ముగిసేవరకు కూడా విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు,అసౌకర్యం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇంటర్మీడియేట్ అధికారిని ఆదేశించారు. జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి జిల్లాలో మొదటి రోజు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 78,377 మంది,2,824 మంది గైర్హాజారు అయ్యారన్నారు. తనిఖీలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్య, త్రాగునీరు, మెడికల్ సదుపాయం,పరీక్ష కేంద్రాల పరిశుభ్రత తదితర అంశాలపై కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి ఒడ్డెన్న,కళాశాల ప్రిన్సిపాల్ నీతూ కులకర్ణి, డి.ఈ.సి. సభ్యులు చెన్నయ్య, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెవీ వాహన డ్రైవర్లకు ఉచిత కంటి ఆరోగ్య శిబిరాలు

### రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ -మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసుల సమన్వయం

ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఏప్రిల్ 1 నుంచి మల్కాజిగిరి సెక్యూరిటీ కౌన్సిల్) మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో తెలంగాణ పోలీసుల అరివ్ అలివ్ " రోడ్ సేఫ్టీ కార్యక్రమం కింద చెర్లపల్లి పారిశ్రామిక ప్రాంతం, ఆటోనగర్ పరిధిలో హెవీ మోటార్ వాహన డ్రైవర్ల కోసం ఉచిత కంటి ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. చెర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, ప్రాంగణాల్లో రెండు శిబిరాలు నిర్వహించగా, ఆటోనగర్‌లో మరో రెండు శిబిరాలు ఏర్పాటు చేశారు. మొత్తం 366 మంది డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోగా, పలువురికి కటారాక్ట్, ప్టెరిగియం వంటి సమస్యలు గుర్తించబడ్డాయి. డ్రైవర్లతో జరిగిన చర్చల్లో ఫోకస్డ్ ఎల్ఈడి హెడ్‌లైట్ల వల్ల దృష్టి సమస్యలు, ప్రమాదకర గుంతలపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఎల్ఈడి హెడ్‌లైట్ల వినియోగం చట్టవిరుద్ధమని ట్రాఫిక్ అధికారులు స్పష్టం చేశారు. డ్రైవర్ ఆరోగ్యం, రోడ్డు భద్రతకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అధికారులు తెలిపారు.



# ఉద్యోగులు - పెన్షన్ దారులకు శుభవార్త

**● దశాబ్దాల కల నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి ● ఆరోగ్య భద్రతకు క్యాబినెట్ ఆమోదం**

**● రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఉద్యోగులు పెన్షన్ దారుల దశాబ్దాల కలను నెరవేర్చిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉద్యోగులు పెన్షన్ దారులకు 1.20 కోట్ల ప్రమాద బీమా వర్తింపు 1,056 కోట్ల మూల ధనంతో ఉద్యోగుల ఆరోగ్య పథకానికి క్యాబినెట్ ఆమోదం ముద్ర వేయడం తో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులలో ప్రజా పాలన ఒక ఆశా కిరణంగా నిలిచింది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. గత ప్రభుత్వం కనీసం మొదటి తేదీ నాడు వేతనాలు అందచేయకపోగా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని, ఉద్యోగ సంఘాలు కూడా అప్పటి ముఖ్యమంత్రికి, తొత్తులుగా మారి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లు గా కొన్ని నియోజకవర్గాలలో శాసనసభ్యులుగా నిలబడేందుకు తమ పదవులను అసోసియేషన్ల పరువును పణంగా పెట్టారని ఎద్దేవా చేశారు. ఇటీవల క్యాబినెట్ నిర్ణయించిన 1,998 వ్యాధులకు నగదు రైతు చికిత్సలు పొందేలా ఉద్యోగులకు అవకాశాలు లభించడం నిజంగా వరం అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రస్తుత పరిస్థితులలో ఉద్యోగ సంఘాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలిచి ప్రభుత్వం ప్రకటించే అన్ని సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి బాధ్యతను తీసుకోవాలని శ్రీనివాసరావు కోరారు. అదేవిధంగా క్యాబినెట్లో ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ దారుల స్కీములకు ఆమోదం తెలిపిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు బట్టి విక్రమార్క లకు అభినందనలు తెలిపారు.

# హైదరాబాద్‌లో ఒడిస్సే ఎలక్ట్రిక్ రికార్డు విక్రయాలు

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశపు ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఒడిస్సే ఎలక్ట్రిక్, 2026 సంవత్సరాన్ని అఖండ విజయంతో ప్రారంభించింది. ఈ ఏడాది మొదటి రెండు నెలల్లోనే హైదరాబాద్ నగరంలో 1000 కంటే ఎక్కువ వాహనాలను విక్రయించి సంస్థ తన పటిష్ఠమైన వృద్ధిని చాటుకుంది. విజయానికి ప్రధాన కారణాలు: ప్రజాదరణ పొందిన మోడళ్లు: ఈ భారీ విజయంలో ఒడిస్సే స్నాప్ మరియు ఒడిస్సే హై-ఫై మోడళ్లు కీలక పాత్ర పోషించాయి. ఇవి భారతీయ రహదారులకు తగినట్లుగా, తక్కువ ఖర్చుతో కూడిన పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలుగా నిలిచాయి. సీఈఓ స్పందన: ఈ సందర్భంగా ఒడిస్సే ఎలక్ట్రిక్ సీఈఓ నెమిన్ వోరా మాట్లాడుతూ.. మొదటి రెండు నెలల్లోనే ఈ మైలురాయిని అందుకోవడం మా ఉత్పత్తుల నాణ్యతకు దక్కిన గుర్తింపు. హైదరాబాద్ మాకు వ్యూహాత్మక మార్కెట్. తెలంగాణ అంతటా మా ఉనికిని మరింత బలోపేతం చేయ డానికి ఇది మాకు గొప్ప ప్రేరణ నిస్తుంది" అని వ్యాఖ్యానించారు. సాంకేతికంగా అధునాతనమైన వాహనాలను అందించడం ద్వారా దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ మొబిలిటీ స్వీకరణను వేగవంతం చేయడమే తమ లక్ష్యమని సంస్థ తెలిపింది.



## మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో 'లో-డోస్ రేడియోథెరపీ'తో కీళ్ల నొప్పులకు ఆధునిక చికిత్స

హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి:మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న వయస్సుతో దేశవ్యాప్తంగా ఆస్టియో ఆర్థరైటిస్ బాధితుల సంఖ్య పెరుగుతోంది. అంచనాల ప్రకారం భారతదేశంలో సుమారు 15 శాతం వయోజనులు ఈ సమస్యతో బాధపడుతున్నారు. ముఖ్యంగా 50 ఏళ్లు పైబడినవారు, మెనోపాజ్ అనంతర మహిళల్లో మోకాళ్లు, తుంటి, భుజం వంటి కీళ్లలో నొప్పి, వాపు, కదలికల లోపం ఎక్కువగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్లో కీళ్ల నొప్పులకు లో-డోస్ రేడియోథెరపీ ద్వారా ఆధునిక చికిత్స అందిస్తున్నారు. కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్డిఆర్టి కీళ్లలో దీర్ఘకాలిక వాపును తగ్గించి నొప్పిని సమర్థవంతంగా నియంత్రిస్తుందని తెలిపారు. ఇది పూర్తిగా నాన్-ఇన్వేసివ్ విధానం కావడంతో ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం లేకుండా అవుట్‌పేషెంట్‌గా చికిత్స పొందవచ్చన్నారు. గ్రేడ్--2, గ్రేడ్--3 ఆస్టియో



ఆర్థరైటిస్ రోగులకు ఇది ప్రత్యేకంగా ఉపయోగకరమని వివరించారు. అంతర్జాతీయ అధ్యయనాల ప్రకారం, ఈ చికిత్స ద్వారా నొప్పి తగ్గడమే కాకుండా కీళ్ల కదలికలు మెరుగుపడుతున్నట్లు వైద్యులు తెలిపారు

## తెలంగాణ ఉద్యమ కారుడు దివంగత గంధం సమ్మయ్య చిరస్మరణీయుడు

**సమ్మయ్య ఆత్మకు శాంతి చేకూరాలి - మొదటి వర్ధంతి సందర్భంగా ప్రజా ప్రతినిధుల పుష్పాంజలి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ ఉద్యమ కారుడు గంధం సమ్మయ్య మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటని పలువురు ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. ఉద్యమ కారుడు గంధం సమ్మయ్య తొమ్మిదవ నెల మాసికం పురస్కరించుకొని పరకాల పట్టణంలోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్‌కుమార్, కౌన్సిలర్లు సూదమల్ల రమేష్, పాలకుర్తి శ్రీనివాస్‌లు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. గంధం సమ్మయ్య ఆత్మకు శాంతిచేకూరాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు గంధం శ్రీనివాస్, రాజు, అనిల్, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శాంతికుమార్‌గౌడ్, శ్రీ మతి లక్ష్మిలను ప్రజా ప్రతినిధులు పరామర్శించారు.

## ఎంఆర్‌ఓకు ఎస్‌సిఆర్‌పిఎస్ డైరీ - క్యాలెండర్ అందజేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను గురువారం సమితి ప్రతినిధులు హయత్‌నగర్ ఎమ్మార్వో జానకికి అందజేశారు. కార్యక్రమంలో సాహెబ్‌నగర్ కమిటి నాయకులు బంటు జంగయ్య, బోరం శంకరయ్య, పోతరాజు సిద్దేశ్వర్, బంటు మహేష్, రాచకొండ ముకేష్, రాచకొండ చిరంజీవి, దాసరి సుధాకర్, రాచకొండ సంజీవ, దాసరి దేవరాజు, దాసరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్‌లో సీసీ రోడ్ పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జవహార్ నగర్ లైఫ్ హాస్పిటల్ దగ్గర 30 లక్షల అంచనా వ్యయం తో చేపట్టబోయే సీసీ రోడ్ పనులు గురువా రం ప్రారంభమైనాయి. ఈ పనులను డివిజన్ మాజీ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో జవహార్ నగర్ అసోసియేషన్ సభ్యులు నారాయణ, శ్రీనివా స్ రెడ్డి,ముత్యం రెడ్డి, జాన్, కాశిరెడ్డి, వై బీ ఆర్ కే ప్రసాద్, పద్మావతి, మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు బాబు, సత్య నారాయణ, సంపత్ రావు, కిషోర్ తదిత రులు పాల్గొన్నారు

## హైదరాబాద్ వాహనదారులకు అలర్ట్

**బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ వైపు వెళ్తున్నారా?**

**ఇవే ప్రత్యామ్నాయ మార్గాలు!**

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ ు ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనుల్లో భాగంగా జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, కేబీఆర్ పార్క్ పరిసరాల్లో స్టీల్ ఫ్లైఓవర్, అండర్ పాస్ నిర్మాణ పనులు వేగవంతం కానున్నాయి. దీని దృష్ట్యా ఫిబ్రవరి 27 (శుక్రవారం) నుండి బంజారాహిల్స్ రోడ్ నెం. 2లో ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రకటించారు.

**ప్రధాన మళ్లింపులు ఇవే:** ఎనఎఫ్సీఎల్ నుండి జూబ్లీహిల్స్ వెళ్లే వారు: సాగర్ సొసైటీ (ముగ్ధ) వద్ద మళ్లింపు తీసుకోగలరు. వీరు శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్, ఇందిరానగర్ లేబర్ అడ్డా, జూబ్లీహిల్స్ రోడ్ నెం. 5 మీదుగా చెక్ పోస్ట్ చేరుకోవచ్చు.రోడ్ నెం. 36 ు 45 నుండి ఎనఎఫ్సీఎల్ వెళ్లే వారు: జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ నుండి వెంకటగిరి, యూసుఫ్ గూడ చెక్ పోస్ట్, మైత్రీవనం మీదుగా పంజాగుట్ట వైపు వెళ్లవచ్చు.బంజారాహిల్స్ రోడ్ నెం. 1 ు కేసీపీ నుండి వచ్చేవారు: రోడ్ నెం. 10 వద్ద క్యాన్సర్ హాస్పిటల్ మీదుగా అగ్రసేన్ ఐలాండ్, భారతీయ విద్యాభవన్ గుండా రోడ్ నెం. 45 వైపు వెళ్లాలి.మాసబ్ ట్యాంక్ నుండి వచ్చేవారు: విరించి హాస్పిటల్ (1/12) వద్ద ఎడమకు తిరిగి అగ్రసేన్ ఐలాండ్ మీదుగా ప్రయాణించవచ్చు.

**వాహనదారులకు కీలక సూచనలు:** రద్దీ సమయాలు: ఉదయం 8:30 -- 11:00, సాయంత్రం 5:00 -- 9:00 మధ్య ఈ మార్గాల్లో ప్రయాణాన్ని సాధ్యమైనంత వరకు నివారించండి.**ట్రాఫిక్ అప్‌డేట్స్:** గూగుల్ మ్యాప్స్ వంటి నావిగేషన్ యాప్స్ ఉపయోగించండి.హెల్ప్‌లైన్: అత్యవసర పరిస్థితుల్లో ట్రాఫిక్ హెల్ప్‌లైన్ 9010203626 నంబర్‌కు కాల్ చేయండి.పౌరులు ఈ మార్పులను గమనించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) కోరారు.

## సకల కళల ఆరంభకులు విశ్వకర్మలు

**విశ్వ కళావిరాట్ డా. శాంతి కృష్ణ ఆచార్య**



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 26 : మానవ మనుగడకు మార్గదర్శకులైన విశ్వకర్మ జాతీయులు మానవాళికి నాగరికతతో పాటు సకల కళా సంస్కృతులను నేర్పించి మానవులను చైతన్య పరుచుటలో క్రియాశీలుల య్యారని ఆనాటి నుండి నేటి వరకు యుగ, యుగాలుగా కళలతో ప్రజలను చైతన్య పరుస్తూ అనేక కళారూపాలు వెలిశాయని ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత విశ్వ కళావిరాట్ డా. శాంతి కృష్ణ ఆచార్య అన్నారు శ్రీమద్విరాట్ ఆర్ట్ క్రియేషన్ రవీంద్రభారతిలో గురువారం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు ఏ పద్మాచారి అధ్యక్షతన నిర్వహించిన రంగస్థల పౌరాణిక నాటక మహోత్సవాలకు ముఖ్య అతిథులుగా డా. శాంతి కృష్ణ ఆచార్య తో పాటు తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘ అధ్యక్షులు డా. వేములవాడ మదన్మోహన ఆచార్య, సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ ట్రిబ్యునల్ పూర్వ న్యాయమూర్తి మారోజు కాంతయ్య, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవన ట్రస్ట్ చైర్మన్ డా. లాలుకోట వెంకటాచారి, తెలంగాణ రాష్ట్ర మనుమయ సంఘ అధ్యక్షులు , బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, పారామిత హాస్పిటల్ చైర్మన్ సుంకోజు భాస్కరాచారి, బొంబాయిలోని ఆంధ్ర మహాసభ ఫార్మర్ ప్రెసిడెంట్ ఎం సిద్ధారెడ్డి, డిఎస్పీ ఉమా చారి, పెద్దోజు నాగేశ్వరరావు పాల్గొన్నారు. శ్రీమద్విరాట్ ఆర్ట్ క్రియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ములుగు రామాచారి, నంది పురస్కార గ్రహీత ముంతోజు సాల్వాచారి, కుతుబ్లాపూర్ నియోజకవర్గ కళాకారుల సంఘం అధ్యక్షుడు గురుకుంట మైపాల్ రెడ్డి ప్రదర్శించిన శ్రీకృష్ణరాయబారం పద్య నాటకం నుండి ప్రదర్శించిన పడక సీన్ ప్రేక్షకులను ఆసాంతం ఆకట్టుకున్నాయి. అనంతరం జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి జీవిత చరిత్ర యూట్యూబ్ వీడియో ప్రోమోను అతిథులు ఆవిష్కరించారు.

## డి.సంజీవయ్య కాలనీ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్ఫర్ అసోసియేషన్ పాత కమిటీ రద్దు




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: డి.సంజీవయ్య కాలనీలోని డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్ఫర్ అసోసియేషన్ పాత కమిటీని రద్దు చేస్తూ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని కలమూరి శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం డి.సంజీవయ్య కాలనీలోని జరిగిన కమిటీ సమావేశంలో సభ్యుల పేర్లను వెల్లడించారు. నూతన కమిటీలో కలమూరి శ్రీనివాస్ రావు, సత్య నారాయణ, మధుసూదన రావు, మధు మోహన్, కుమార్, యాదగిరి, మహేందర్, మల్లేష్ లు కమిటీలో సభ్యులుగా ఏర్పడినారు. మార్చి ఒకటవ తేదీన పూరి స్థాయి కమిటీని నియమించనున్నట్లు పేర్కొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి సమేత కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: శ్రీ అభయ ఆంజనేయ స్వామి సమేత కోదండ రామాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి సమేత కోదండ రామాలయం పునర్ ప్రతిష్ట కార్యక్రమంలో మాధవరం అభిలాష్ రావు, మాధవరం రామ్మోహన్ రావు, పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీధర్, అనిల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సరిగమలు గలగలలు!!




ముషీరాబాద్,మేజర్న్యూస్ ః తెలంగాణప్రభుత్వం భాషా సాంస్కృతిక,పర్యాటక శాఖ సౌజన్యంతో అరవింద్ ఆర్ట్స్ అసోసియేషన్ అమరగాయకుల కు గీతాంజలిగా సరిగమలు గలగలలు శీర్షికన సినిమాపాటల విభావరిని నిర్వహించారు. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో నిర్వహించారు. గాయనీ గాయకులను, సమాజసేవకులను ఈ సందర్భంగా సత్కరించారు. కట్టారఘువీర్ గౌడ్ -అరవింద్ ఆర్ట్స్ వ్యవస్థాపకులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. శారద, అనురాధ, శకుంతల, మధుసూదన్‌రావు, నవీన్, శ్రీనివాస్‌చారి పాటలను ఆలపించారు. స్వరరంజని అధ్యక్షులు ఏ.సౌమిత్రి, అరవింద్ కుమార్‌గౌడ్,నిత్యా ఆర్ట్స్ శ్యాం సుందర్‌రెడ్డి ,కుమార్, నారాయణ,టి.రమేశ్, నర్సింహా, వినోద్‌గౌడ్, భానుమూర్తి, రామస్వామి,కిషన్, బిక్షపతి, శివపూజ శాంతలింగం -లను సత్కరించారు.

## రంజాన్ మాసంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పిస్తా హౌస్ హలీమ్ ఖ్యాతి




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో హైదరాబాదీ హలీమ్‌కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న గుర్తింపును మరోసారి చాటిచెప్పారు. ఉపవాస విరమణకు హలీమ్ ప్రధాన వంటకంగా నిలుస్తున్న ఈ పవిత్ర మాసంలో, సంప్రదాయ రుచిని ప్రపంచానికి పరిచయం చేస్తున్న విధానంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. దేశంలోని అనేక నగరాలతో పాటు విదేశాల్లోనూ హైదరాబాదీ హలీమ్‌కు ఉన్న ఆదరణ ఈ సందర్భంగా స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్ మొహసీ మాట్లాడుతూ, హైదరాబాదీ హలీమ్‌కు జాతీయంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయంగా కూడా ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. భారతదేశంతో పాటు అమెరికా, గల్ఫ్ దేశాలు, ఇతర విదేశాల్లోనూ హలీమ్‌ను ప్రేమించే వారు ఎక్కువగా ఉన్నారని చెప్పారు. రంజాన్ మాసంలో ప్రపంచవ్యాప్తంగా హలీమ్‌కు పెరుగుతున్న డిమాండ్ తమకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. అలాగే మహ్మద్ మొహద్దీన్ అలీ మాట్లాడుతూ, సంప్రదాయ వంటకంగా మొదలైన హలీమ్ నేడు భారతీయ వంటకాలకు ప్రతీకగా ప్రపంచ స్థాయిలో నిలిచిందని అన్నారు. నాణ్యత, పరిశుభ్రత, రుచిలో స్థిరత్వమే ఈ గుర్తింపుకు ప్రధాన కారణమని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తయారీ, ప్యాకేజింగ్ విధానాలు పాటించడం ద్వారా విదేశీ మార్కెట్లలో కూడా విశ్వాసాన్ని సంపాదించామని తెలిపారు. మొత్తంగా రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం హైదరాబాదీ హలీమ్ ఖ్యాతిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత బలపరిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు. సంప్రదాయం, విశ్వాసం, ప్రపంచ స్థాయి గుర్తింపు అనే మూడు అంశాలతో ముందుకు సాగుతున్న ఈ ప్రయత్నం భవిష్యత్తులో మరిన్ని దేశాలకు హలీమ్ రుచిని చేరువ చేయనుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

**IN THE COURT OF THE HON'BLE VIII ADDL JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT: HYDERABAD**

O.S. NO. 417 OF 2026

Between :

Amit Kumar Gupta and others ...Plaintiffs

AND

All concerned ..Defendants

To,

All Concerned

The above-named plaintiffs have filed the present suit seeking a declaration that they are the legal heirs of Late Ashok Kumar Gupta and Jyoti Gupta. if anybody have got any objection for grant of the above relief in favour of the plaintiffs they may file their objections before the undersigned on the said date on 11-03-2026, other wise the matter will be heard and decided as per the rules, the matter stands posted on 11-03-2026.

(By Order of the Court)

M/s. **HARI GOPAL NEELA**
D.SARADA,
Advocates, # H.No 3-8-347,
Chandrapuri Colony, Road No4, L.B.Nagar, Hyderabad.
Ph 9959322088

ముషీరాబాద్,మేజర్న్యూస్ : హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ రిటైర్డ్ ఉద్యోగులు ఎం.అరవింద్-వై.వేదకళ దంపతుల కుమార్తె కావ్య-ఉజ్వల్ వివాహ వేడుక ఇందిరాపార్కు వద్దగల రామకృష్ణామఠం ప్రక్కన ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు నగర గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.



## తుర్కపల్లి ఆర్‌యుబి., నవీకరణ పనుల పురోగతిపై న్యూ బొల్లారం కాలనీవాసుల హర్షం



ఆల్వాల్, సూర్య (మేజర్ న్యూస్ ): తుర్కపల్లి ఎల్. సి. 240 వద్ద చెపట్టిన ఆర్. యు. బి., పునః ప్రారంభించడం జరిగింది. ఈ పనులకు సంబంధించి ప్రధాన గట్టం ఆయ్. యు. బి. బ్లాక్ లను రైల్ ట్రాకుల క్రిందకి చేర్చడం విజయం వంతంగా పూర్తయింది. వాస్తవం ట్రాక్ ల పునరుద్ధారణపై ఇతర పనులు త్వరలో పూర్తి చేయబడుతుంది. సరన్ నగర్ కాలనీ ప్రక్కన ఉన్న న్యూ బొల్లారం -తుర్కపల్లి ప్రధాన రహదారి పై ఉన్న ఇతర నిర్మాణ పనులు సౌత్ సెంట్రల్ రైల్వే ఆర్. యు. బి. ని త్వరగా పూర్తిచేయాలని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ - ఆల్వాల్ (ఎమ్. ఎమ్. సి.--ఆల్వాల్ ) ? హెచ్. ఎమ్ డబ్ల్యూ. ఎస్. ఎస్. బి.--మల్కాజ్గిరి జోన్ నుండి మురుగు నీటి పారుదల పనుల కోసం వేచి చూస్తున్నాము. ప్రాజెక్ట్ ను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడం లో పాల్గొన్న వారికి న్యూ బొల్లారం కాలనీ వాసులం కృతజ్ఞులు తెలుపుతున్నామన్నారు.









**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT HYDERABAD**

**O.S. No. 4647 OF 2025**

**BETWEEN:**

**1.Smt Terrah Naomi Eliada** W/oLate Pilli Kishore Kumar
**2.Pilli Mary Zipporah** D/o Late Pilli Kishore Kumar
**3.Pilli Ruben** S/o Late Pilli Kishore Kumar

**...PLAINTIFFS**

**AND**

1.Sri Pilli Raghavulu S/o Pilli Chantabbaiah,
2.Smt Pilli Suvarna W/o Pilli Raghavulu,
3.The Tahsildhar, Saidabad Mandal,
4.All Concerned

**...DEFENDANTS**

**To**
**All other Concerned**

**...DEFENDANT NO.4**

Please take notice thatSmt Terrah Naomi Eliada W/oLate Pilli Kishore Kumar and others, residents of H.No: H. No: 6-11-741/D/86, Moosarambagh, Opp: Max Vision Lane, PO: Malakpet Colony, Saidabad Mandal, Hyderabad District, Telangana State – 500036, have filed the above Suit for DECLARATION of LEGAL HEIR against the Defendants U/S 26 ORDER VII RULE 1 AND 2 OF CPC to Declare the Plaintiffs and Defendant No: 1 & 2 as the legal heir of their deceased LatePilli Kishore Kumar, In the name of the Plaintiffs and the same is posted to 31-03-2026 for appearance. If any person or persons have any objection in granting above mentioned relief in favour of the Plaintiffs, they are at liberty to appear and file objections if any, before the above-mentioned Court on **31-03-2026 at 10-30 A.M.** Otherwise the Hon'ble Court will hear and decided the case as per law.

**//BY ORDER OF THE COURT//**

**Sd/-REKULAPETA SUDHAKAR**
ADVOCATE
Plot No: 6, Street No:12,
HMT Nagar, Nacharam, Hyderabad,
Telangana -500076.Ph No: 9505506016

**IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT L.B.NAGAR.**

O.S. NO. 132 OF 2026

BETWEEN:

Sri. Pallitodi Rama Krishna ...Plaintiff

AND

THE THASILDAR/ MRO, Balapur Mandal BALAPUR & ANOTHER ...Defendants

To,

ALL CONCERNED

Please Take notice that the Plaintiff has filed the above suit for Declaration to Declare him as the Legal Heir of Late Smt.Pallitodi Girija, W/o. Pallitodi Rama Krishna and successor "The Hon'ble Court was pleased to order for publication of this Notice in the above Suit and the matter is posted to 17-03-2026 at 10.30 A.M., for your appearance. if any person/persons have any objection or claim, may appear before this Hon'ble Court on 17-03-2026 at 10.30 A.M., either in person or through Counsel/Advocate otherwise the matter will be adjudicated and decided in your absence due process of Law. Hence this notice.

/ / BY ORDER / /

Place: R.R.District
Date: 25-02-2026

M/s. **K.SREEDHAR & ASSOCIATES**
Advocates
Flat No. 3014,JP Apartments, JPMN,
Near Balapur X roads Meerpet
Ranga Reddy District-500097
Cell: 9849660894.

# స్వయం ఉపాధితో ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలి

**ఎమ్మెల్యే వివేకానంద్**



కొంపల్లి మేజర్ న్యూస్ : స్వయం ఉపాధితో ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అన్నారు. గురువారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ నెహ్రూ నగర్ ఆస్బెస్టాస్ కమాన్ వద్ద సిహెచ్. భూపతి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర జనరిక్ మెడికల్ స్టోర్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు అధికంగా నివసించే జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఏర్పాటు చేసిన మెడికల్ షాప్ వినియోగదారులకు చౌక ధరలో మందులను అందించి దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, సీనియర్ నాయకురాలు తారక రాణి, సీనియర్ నాయకులు సుధాకర్, సాబేర్, క్రాంతి యాదవ్, జల్దా లక్ష్మీనాథ్, కార్తీక్ గౌడ్, బాలు నేత, ఎర్వ సాయికిరణ్, టీంకు గౌడ్, కరుణా , మేరీ, అల్లావుద్దీన్, గిరి, ఆశం తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ గోపాల్ సేవా సమితి వారిచే పాఠశాల విద్యార్థులకు అల్పాహారం వితరణ



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃకృష్ణ గోపాల్ సేవా సమితి వారి నిత్య సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రభుత్వ పాఠశాల విధ్యార్ధులకు అల్పాహారం వితరణ కార్యక్రమం చేపట్టారు. సమాజ హితం కోరుతు కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి నిత్యం అన్నదానం, అల్పాహారం పంపిణీ, పేదలకు దుస్తుల పంపిణీ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే గురువారం ప్రభుత్వ పాఠశాల విధ్యార్ధులకు అల్పాహారం పంపిణీ చేసినట్లు సేవా సమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ తెలిపారు. ప్రపంచంలో అన్నదానం కంటె గొప్ప సేవ మరొకటి లేదన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సచిన్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, ఈసి సభ్యులు సునీల్ దారాడే, సిద్దార్ధ్ పాల్చం, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ సర్కిల్ లో 100% చెత్త సేకరణపై అధికారులతో డీసీ సమీక్ష



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ సర్కిల్ పరిధిలో వంద శాతం చెత్త సేకరణను నిర్ధారించేందుకు సంబంధిత అధికారులతో డీసీ శశిరేఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు, ఎస్ఆర్‌పీలు, రామ్కీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి రోజువారీగా చెత్త సేకరణ జరిగేలా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించారు. ఎస్ఏటీ బృందాల ద్వారా చెత్త సేకరణను క్రమం తప్పకుండా నిర్వహించాలనీ, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని సూచించారు. వార్డు అధికారులు, శానిటరీ సూపర్వైజర్లు, అసిస్టెంట్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు పరస్పర సమన్వయంతో పనిచేసి చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. మియాపూర్ సర్కిల్ పరిధిలో పరిశుభ్రత మరింత మెరుగుపరచడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు డీసీ తెలిపారు.

# ట్రాఫిక్ చాలాన్ల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఇక్కట్లు

- పరీక్షల వేళ విద్యార్థుల తల్లిదండ్రులకు ట్రాఫిక్ పోలీసులు సహకరించకుండా వేదింపులు
- పరీక్ష కేంద్రాల వద్ద తల్లిదండ్రుల వాహనాలు ఆపి చలాన్లు రాయడం సబబు కాదు
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు ప్రారంభం సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు సేవాభావంతో తమ వంతు సహకారం అందించాలని ఎల్బీనగర్ నియోజకవర్గం తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఇన్‌చార్జ్, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్‌గౌడ్ కోరారు. పరీక్షా కేంద్రాలకు వెళ్లేటపుడు విద్యార్థులు లిఫ్ట్ అడిగితే వాహనదారులు సహకరించాలన్నారు. అదే విధంగా విద్యా శాఖ కూడా 5నిముషాలు ఆలస్యం అయినా కూడా అనుమతించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పరీక్షా కేంద్రాలకు తమ పిల్లలను దూర ప్రాంతాల నుంచి తీసుకు వచ్చే వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు సహకరించాలని, కానీ కొంత మంది పోలీసులు నడిరోడ్డుపై వాహనాలు ఆపి నిబంధనల ఉల్లంఘటన పేరుతో చలాన్లు రాస్తు వేదిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని ఈ విషయంలో పోలీసులు కాస్త వెసులు బాటు కల్పించాలని కోరారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ పోలీసులు వాహనాల ఫోటోలు తీసి చలాన్లు ఇంటికి పంపిస్తున్నట్లు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయానికి ఫోన్‌లు వస్తున్నాయని ఈ విషయంలో పోలీస్ శాఖ కొన్ని నిబంధనలను సడలించాలని బొంగు వెంకటేష్‌గౌడ్ కోరారు.

# ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రవికుమార్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా బీజేపీ శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు సీతారామ రాజు, ఇతర నాయకులతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో సుదీర్ఘకాలం ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. అలాగే భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తమ విశేష సేవలను కొనసాగించాలని ఈ సందర్భంగా కోరుతూ రవికుమార్ యాదవ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# 'మౌనం' పుస్తకావిష్కరణ




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 26 : విద్యావాచస్పతి, రచయిత డా. మోదేపల్లి శ్రీలత కోటపాటి రచించిన 'మౌనం' పుస్తకావిష్కరణ సభ ప్రముఖ సాహితీ సంస్థ 'యువకళావాహిని' ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు, ఐ.ఎ.ఎస్. (రి) డా. కెవి రమణ చారి పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనుషులం మనస్తత్వాన్ని రచయిత్రి మౌనం పుస్తకంలో అద్భుతంగా తెలియజేశారని పేర్కొన్నారు. సౌందర్యాన్ని ప్రకాశింపజేసేది మనసు అని పుస్తకంలో అపూర్వంగా రాశారని తెలిపారు. మోదేపల్లి శ్రీలత కోటపాటి భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రచించాలని ఆకాంక్షించారు. ప్రముఖ సాహితీవేత్త డా ఓలేటి పార్వతీశం సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రముఖ సినీ రచయిత డా. పి. రాజేంద్రకుమార్, పూర్వ దూరదర్శన్ వ్యాఖ్యాత, ప్రయోక్త విజయదుర్గ, ప్రముఖ వ్యాపారవేత్త మోదేపల్లి కొండయ్య, నవచేతన పబ్లిషింగ్ హౌస్ ప్రతినిధి పన్యాల నారాయణరెడ్డి, యువకళావాహిని అధ్యక్షులు 'కళావాచస్పతి' లంక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు ప్రముఖ గాయనీ, గాయకులు సురేఖామూర్తి, పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఆలపించిన 'సినీ మధురగీతాలు' అలరించాయి .

# డంపింగ్ యార్డ్ సమస్యపై అధికారుల నిర్లక్ష్యం

**ఆకుల సతీష్**



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ డంపింగ్ యార్డ్ సమస్యపై అధికారుల నిర్లక్ష్యం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది అని ఆకుల సతీష్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఒకవైపు సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో కమిషనర్ సృజన చెత్త నిర్వహణలో కఠిన చర్యలు తీసుకుంటుండగా, మరోవైపు నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో మాత్రం చెత్త సమస్య రోజురోజుకు విషమిస్తోందని విమర్శించారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ప్రతి ఇంటి నుంచి సేకరించే చెత్తను డంపింగ్ యార్డ్ (డంపింగ్ సాటిలైట్ సెంటర్) నుంచి జవహర్ నగర్‌కు తరలించేందుకు ప్రతి సంవత్సరం టెండర్లు పిలిచి కాంట్రాక్టర్‌ను ఎంపిక చేయడం జరుగుతుంది. గత కాంట్రాక్ట్ ముగిసి 15 రోజులు కావొచ్చినా, కొత్త కాంట్రాక్టర్ ఎంపిక ప్రక్రియలో జాప్యం జరుగుతోందని ఆక్షేపించారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలో ప్రతి రోజు సుమారు 150 టన్నుల చెత్త సేకరణ జరుగుతుండగా, ఇప్పటివరకు సుమారు 2000 టన్నుల చెత్త డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిందని తెలిపారు. చెత్త తరలింపులో స్పష్టత లేకపోవడంతో చెత్త ఆటోలు రోడ్లపైనే చెత్త వేయాల్సిన పరిస్థితి ఏర్పడి, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. విజిలెన్స్ విచారణలో ఉన్న పాత కాంట్రాక్టర్‌కు చెల్లింపులు చేయవద్దని సూచనలు ఉన్నప్పటికీ, చెల్లింపులు జరిపిన డిప్యూటీ కమిషనర్, గత 15 రోజులుగా చెత్త సమస్యపై చొరవ చూపకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. గత రెండు రోజులుగా 10 నుంచి 15 టిప్పర్లతో నామమాత్రంగా చెత్త తరలింపు చేపట్టినా, రోజువారీగా వచ్చే చెత్త నిర్వహణకు అది సరిపోదని తెలిపారు. తక్షణమే రోజుకు కనీసం 200 టన్నుల చెత్త తరలించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. డంపింగ్ యార్డ్‌లో హిటాచిల సహాయంతో చెత్తను ఒకవైపు తరలించి, రోజువారీగా వచ్చే ఆటోలు లోపలికి వెళ్లే విధంగా ఏర్పాటు చేయాలని, ఈ సమస్య తీవ్రరూపం దాల్చడానికి కారణమైన డిప్యూటీ కమిషనర్‌పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే జగద్గిరిగుట్టలో లాగా చెత్తని ట్రాన్స్పోర్టేషన్ చేయడానికి కంప్రెస్సింగ్ కంటైనర్ సిలిండర్స్ ఏర్పాటు చేసి వాటి ద్వారా తరలించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఈ సమస్యను అధికారులు అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

# దిల్‌సుఖ్‌నగర్‌లో శతకోటి సాయి నామ జప మహా యజ్ఞం ముగింపు

## ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సాయి నామ శతకోటి (వంద కోట్లు) జప మహా యజ్ఞం ముగింపు ఉత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాయి నామ శతకోటి జప మహా యజ్ఞం అనేది భక్తులు సాయి నామాన్ని కోటి సార్లు జపిస్తూ, సాయిబాబా కృపను పొందే గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక శాంతి, సద్భావనలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ తో పాటు ట్రస్ట్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# 13లక్షల వ్యయం తో సి. సి. రోడ్డు పనులను ప్రారంభించిన రాజ్ జితేంద్రనాథ్

ఆల్వాల్ సూర్య (మేజర్ న్యూస్ ): ఆల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారం డివిజన్ లోని భాగ్యనగర్ కాలనీ లో 13లక్షల వ్యయం తో సి. సి. రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాత్ శుక్రవారం కలనివాసులు స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగ్యనగర్ కాలని లో సి. సి. రోడ్డు గూర్చి చాలా కాలంగా కాలని వాసులు కోరుతున్నారని, కేవలం మురుగునిటీ పారుదల సరిగా లేని కారణంగా రోడ్డు పనులు వేయుటకు వీలు లేకపోయిందని అన్నారు. కాలనీ వాసుల ఇబ్బందులను దృష్టిలో యుంచుకొని మల్కాజ్గిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు మైనం పల్లి హన్మంతా రావు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందనారు. ఆయన సూచన మేరకు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కల్సి జోనల్ కమీషనర్ ను కలువగా సి. సి. రోడ్డు పనులకు 13లక్షలు మంజూరి చెయ్యడం జరిగిందని తెలిపారు. కాలనీ వాసులు మాట్లాడుతూ మా కాలనీ లో రోడ్లు లేక చాలా ఇబ్బందులను ఎదురుకున్నామని, మా ప్రక్కనే వున్న పలు కాలనీ లలో రోడ్లు వేస్తున్నారు, మా కాలనీ లో రోడ్లు మంజూరు కాకపోవడం తో చాలా నిరాశ చెందామని, మా సమస్యను రాజ్ జితేంద్ర నాథ్ కు వివరించామన్నారు. స్పందించిన కార్పొరేటర్ మా కాలనీ సభ్యులను వెంట తీసుకోని వెళ్లి జోనల్ కమీషనర్ తో మాట్లాడి న్మానంతరావు సహాయ



సహకారాలతో రోడ్డు పనులను మంజూరి చేయించినందుకు వారికి మా కాలనీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో కాలని ఆర్. డబ్ల్యూ. ఏ., సభ్యులు ఆర్. మల్లారెడ్డి, పై. సాయి రెడ్డి, రవి, శివ, సుధాకర్ రెడ్డి,మహేందర్ రాజు, రామయ్య, సునీత, స్వప్న, శిరీష, రజిత, కావ్య, విజిత లు, కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శైలం యాదవ్, నవీన్, వెంకటేష్,లడ్డు రెడ్డి, దేవా, శ్రీనివాస్ గౌడ్, కొండల్ రెడ్డి, రాజేందర్ యాదవ్, స్వామి, సుదీప్ రెడ్డి,రెహ్మాన్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ నల్ల కన్నుకు నివాళి ....




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో సిపిఐ అగ్ర నాయకుడు తమిళనాడు రాష్ట్ర మాజీ కార్యదర్శి కామ్రేడ్ నల్ల కన్ను కి హైదరాబాద్ ఆఫీస్ ముందు నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ డాక్టర్ బి వి విజయలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ఏడు సంవత్సరాలు జైలు జీవితం గడిపి పేద ప్రజల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ లో నల్ల కన్ను చేరటం జరిగింది. జీవితాంతం రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల కోసం వారి హక్కుల పరిరక్షణ కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన నాయకుడు.
అక్రమ ఇసుక తవ్వకాలకు వ్యతిరేకంగా , పర్యావరణ పరిరక్షణ సామాజిక న్యాయ జెండాగా జరిగిన అనేక ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషించాడు. కోట్లాదిమంది పీడత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయినాడు. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్ మాట్లాడుతూ దోపిడికి వర్గాలకు వ్యతిరేకంగా అట్టడుగు ప్రజల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతం పనిచేస్తుందని తన జీవితం ద్వారా తెలిపిన వ్యక్తి కామ్రేడ్ నల్ల కన్ను అన్నారు. తమిళనాడు వ్యాప్తంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న వారిని అత్యంత ప్రభావితం చేసిన వ్యక్తి. పార్టీలకు అతీతంగా అందరి మనసులను గెలుచుకున్న వ్యక్తి. జీవిత చరమాంకంలో కూడా అత్యంత సాధారణ జీవితం గడిపాడు. ప్రభుత్వాలు, వివిధ సంస్థలు తనకు ఇచ్చిన అవార్డుకు సంబంధించిన డబ్బును కూడా తిరిగి ప్రభుత్వాలకి ఇచ్చినటువంటి ఆదర్శమైన నాయకుడు. ఆయన జీవితం పోరాడుతున్న శక్తులకు ఒక స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ సమసమాజ నిర్మాణం కోసం పోరాటం నిర్మించడమే ఘనమైన నివారణ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రమోహన్ గౌడ్, నేర్లకంటి శ్రీకాంత్, కాంపల్లి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చెట్టు కింది శ్రీనివాస్, జంగయ్య,చైతన్య ,కళ్యాణ్,అశోక్, భవన నిర్మాణ కార్మికులు గణేష్, జిల్లా నాయకులు గౌస్,భాను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిల్ కలెక్టర్ సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా జేఏసీ ధర్నా



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ పరిధిలోని ఎంఎంసీ, సిఎంసీ యూనియన్ నాయకులు కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)గా ఏర్పడి, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మల్కాజ్‌గిరి కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. మల్కాజ్‌గిరి కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి చాంబర్ వద్ద జరిగిన ఈ ధర్నాలో, బిల్ కలెక్టర్ సాయి కిరణ్‌పై విధించిన సస్పెన్షన్‌ను తక్షణమే రద్దు చేయాలంటూ జేఏసీ తరపున వినతిపత్రం సమర్పించారు. ఈ సస్పెన్షన్ నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని యూనియన్ నేతలు ఆరోపించారు. ధర్నాలో అధికారులు సాయి కిరణ్‌పై సస్పెన్షన్ విధించడానికి పేర్కొన్న కారణాలపై జేఏసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రెడ్ నోటీసులు సకాలంలో ఇవ్వలేదన్న కారణంతోనే సస్పెండ్ చేశామని అధికారులు చెప్పినప్పటికీ, అతనిపై ఉన్న పనిభారం ఎంత ఉందన్న అంశాన్ని పరిగణనలోకి తీసుకోలేదని నేతలు తెలిపారు. హెడ్ ఆఫీస్ నుంచి ప్రతి ఏడాది అక్టోబర్ లేదా డిసెంబర్ నాటికి రావాల్సిన రెడ్ నోటీసులు ఈసారి తీవ్ర ఆలస్యంగా రావడం వల్లే నోటీసుల పంపిణీలో జాప్యం జరిగిందని వివరించారు. అదనంగా, ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో సాధారణంగా కొత్త పనులు ఇవ్వకపోయినా, ఎలక్ట్రికల్ నుంచి పీటీఐఎన్ నంబర్ల మాపింగ్ పనులు రోజుకు వంద వరకు చేయాలని ఒత్తిడి చేసినట్టు ఆరోపించారు. ఎన్నికల నేపథ్యంలో డోర్ టు డోర్ ప్రీ--సర్వే పనులు, దానికి తోడు రోజువారీ కలెక్షన్ లక్ష్యాలు విధించడం వల్ల సిబ్బందిపై తీవ్ర ఒత్తిడి పెరిగిందని జేఏసీ పేర్కొంది. ఈ అన్ని పరిస్థితులు అధికారులకు తెలిసినప్పటికీ, కావాలనే చిన్న ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చారని విమర్శించారు. ఈ నేపథ్యంలో,ఎల్ బి నగర్ జోనల్ కమిషనర్ సాయి కిరణ్‌ను సస్పెండ్ చేయడం సీసీఏ రూల్స్‌కు, ఫండమెంటల్ రూల్స్‌కు విరుద్ధమని జేఏసీ స్పష్టం చేసింది. సస్పెన్షన్ చేసే అధికారం కేవలం కంపిటెంట్ అథారిటీ అయిన కమిషనర్‌కే ఉండగా, ఆయనకు కనీస సమాచారం ఇవ్వకుండా చర్యలు తీసుకోవడం అన్యాయమని ఆరోపించారు. ఈ అంశంపై అసోసియేషన్ కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని జేఏసీ నేతలు తెలిపారు.

# ఈ ఏడాది కూడా రంజాన్ కానుకలు అందజేస్తా : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రతి యేటా మాదరిగానే ఈసారి కూడా రంజాన్ కు ముస్లింలకు కానుకలు అందజేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హామీనిచ్చారు. గురువారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ కు చెందిన అబుబకర్ మసీద్, మిర్జాలగూడ లోని కుతుబ్ షాహి మజీద్ ముస్లిం పెద్దలు మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డికి కలిసి రంజాన్ కానుకల గురించి అడి గారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందిం చి, రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు కానుకలు అందేలా తగిన చర్యలు తీసుకుం టానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాద వ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టమర్ల విశ్వాసం చోరగొన్న శ్రీ కుశ వెంచర్స్ సంస్థకు గుర్తింపు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తమ కస్టమర్ల విశ్వాసం, టీం కృషి వల్లే తెలంగాణలోని బెస్ట్ ప్రీమియం ప్లాట్ డెవలప్మెంట్ కంపెనీ క్యాటగిరీలో శ్రీ కుశా వెంచర్స్ సంస్థకు గుర్తింపు లభించినట్టు సంస్థ వ్యవస్థాపకులు, సిఇఒ ప్రసన్నకుమార్ బల్లిపాగు తెలిపారు. ఇటీవల బెంగళూరులోని రమద బై విందమ్, యెలహంకలో ఘనంగా జరిగిన "ఇవాల్వింగ్ సౌత్ ఇండియా బిజినెస్ ఎక్సెలెన్స్ అవార్డు -2026" కార్యక్రమంలో కుశా వెంచర్స్ నామినేట్ అయినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ నాణ్యత, విశ్వసనీయత మా సంస్థ ప్రధాన లక్ష్యాలన్నారు. భవిష్యత్తులో కూడా మెరుగైన సేవలు అందించడానికి కట్టుబడి ఉంటామన్నారు. తెలంగాణలో నాణ్యమైన లేఅవుట్లు, న్యాయపరమైన స్పష్టత, భవిష్యత్తు విలువ కలిగిన ప్రాజెక్టులతో సంస్థ విశ్వాసాన్ని సంపాదించిందని వివరించారు. ఈ నామినేషన్ సంస్థకు గౌరవప్రదమైన మైలురాయిగా నిలిచిందని పేర్కొన్నారు.

# రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఉద్యమకారులకు అవకాశం ఇవ్వాలి..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గం లోని డివిజన్లో తెలంగాణ ఉద్యమకారులకు పోటీ చేసే అవకాశం కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు ఆ పార్టీ యువ నాయకుడు ముఠా జయసింహనుకలిసి వినతి పత్రం ఇచ్చారు. అదేవిధంగా పార్టీ పదవుల్లో సైతం తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా ముఠా జై సింహ మాట్లాడుతూ ఉద్యమకారులకు ఎన్నికల్లో అవకాశం కల్పించే విధంగా అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీతెలంగాణ ఉద్యమకారులు కల్వ గోపి, రేషం మల్లేష్, అజయ్ ముదిరాజ్, సిరిగిరి శ్యామ్ నేత శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, బిక్షపతి , జోగేందర్,వేణుయాదవ్ ,బాలరాజ్, దేవయ్య, చంద్రశేఖర్ యాదవ్,, వంశీ చింతకింది , మందుల నరసయ్య, విట్టల్ , అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటన నిందితులను తక్షణం అరెస్టు చేయాలి

## మల్కాజిగిరిలో ...బీసీ, ఎస్సీ కుల సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కుమ్మెర జాతర సందర్భంగా ఓ పసి పాప మృతి చెందిన ఘటనలో, మిగిలిన నిందితులను కూడా వెంటనే అరెస్ట్ చేసి బాధితులకు తగిన న్యాయం చేయాలని బీసీ,ఎస్సీ కుల సంఘా ల నాయకులు డిమాండ్ చేశారు. బుధవా రం రాత్రి మల్కాజిగిరికి చెందిన బీసీ, ఎస్సీ కుల సంఘాల నాయకులు ఆధ్వర్యంలో అనుటెక్స్ చౌరస్తా నుండి మల్కాజిగిరి చౌరస్తా వరకు ఆ సంఘం నాయకులు కొవ్వొత్తులతో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా నిందితులు అందరిని అరెస్ట్ చేయాలని,వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిగ్గరగా నినాదాలు చేశారు. ఈ సందర్బంగా నాయకులు బత్తిని నరసింహ గౌడ్, కాసర్ల నాగరాజు, జీడి. బాలచందర్ గౌడ్ లు మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ జిల్లా కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలో ఈ నెల 18న నిర్వహించిన జాతర సందర్భంగా దళిత, రజక కుటుంబాలపై అగ్రకులాల వారు దాడి చేయడంతో,ఈ ఘటనలో రెండు నెలల చిన్నారి మృతి చెందిందని తెలిపారు. పసికం దును కాలుతో తన్ని చంపిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన జరిగి ఆరు రోజులు గడిచినా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనలో కేవలం ముగ్గురిని మాత్రమే అరెస్టు చేసి, మిగతా నిందితులను వదిలే యడం వల్ల, పెత్తందారుల దౌర్జన్యాలు పెరిగే పరిస్థితి నెలకొందని విమర్శించారు. రజక కుటుంబం సంబంధించిన మహిళలని కూడా చూడకుండా, వారిపై రెడ్డి కులానికి చెందిన వారు దాడి చేసి, దేవాలయ ప్రవేశానికి అడ్డు కోవడం సిగ్గుచేటని విమర్శించారు. దీనిని అడ్డుకున్న యువకుడిని సైతం మూడు గంటల పాటు నిర్బంధించి చిత్ర హింసకు గురి చేశారని తెలిపారు. ఈ సంద ర్భంగా జరిగిన దాడిలో రెండు నెలల పసి పాపను కాలుతో తన్ని చంపటం దారుణమ న్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో జరిగిన ఈ దారుణ ఘటనకు పోలీసులు, పెత్తం దారు లకు కొమ్ము కాస్తుండటం సిగ్గు చేటని ధ్వజ మెత్తారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించక పోవడం, జిల్లా డిఎస్.పి, ఎస్పీ గాని, కలెక్టర్లు గాని స్పందించక పోవడం అగ్రకుల ఆధిపత్యానికి నిదర్శనమని వారు విమర్శించారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి దుండగులకు కఠిన శిక్షలు వేయాలని,బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి రూ.1 కోటి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, వారికి తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. బాధ్యతరహితంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను వెంట నే సస్పెండ్ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల నాయకులు కరుణం గోపి, టి.ఎన్ కృష్ణగౌడ్, జీనుకుంట్ల రమేష్ గౌడ్, జీడి బాలచందర్ గౌడ్, జీడి నవీన్ గౌడ్, పి.రామకృష్ణ, బక్క నాగ రాజు, నర్సింగరావు, కె.సంపత్, గౌతంరాజు, పి. సత్యనారాయణ, ఎం.శ్రీనివాస్, నరహరి గౌడ్, వీర స్వామి,డి.రాజు,శ్రీనివాస్, దర్శనం తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో సరికొత్త షోరూమ్‌ను ప్రారంభించిన మలబార్ గోల్డ్, డైమండ్స్

హైదరాబాద్, మేజర్ న్యూస్; మలబార్ గోల్డ్ ౘ డైమండ్స్ సంస్థ హైదరాబాద్‌లోని కోకాపేటలో తమ సరికొత్త షోరూమ్‌ను ప్రారంభించడం ద్వారా తెలంగాణలో తన వ్యాపార విస్తరణను మరో ఘట్టానికి తీసుకెళ్లింది. సుమారు 8,900 చదరపు అడుగుల భారీ విస్తీర్ణంలో, రాక్‌వెల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ షోరూమ్‌ను టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే తోల్కంటి ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ కొత్త మాల్ ప్రారంభంతో హైదరాబాద్‌లో మలబార్ షోరూమ్‌ల సంఖ్య 18కి చేరుకోగా, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వీటి సంఖ్య 26కు పెరిగింది, ఇది సంస్థకు ఉన్న బలమైన మార్కెట్ పట్టును స్పష్టం చేస్తోంది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, కోకాపేట ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతూ అంతర్జాతీయ బ్రాండ్‌లకు మరియు నివాసాలకు ప్రధాన కేంద్రంగా మారుతోందని కొనియాడారు. మల్టీప్లెక్స్‌లు మరియు ఇతర వ్యాపార సముదాయాలు ఇక్కడ కేంద్రీకృతమవడంతో, స్థానిక కొనుగోలుదారులకు ఈ



షోరూమ్ ఎంతో సౌకర్యవంతంగా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ సీనియర్ నాయకత్వ బృందంతో పాటు స్థానిక ప్రముఖులు పాల్గొని, వినియోగదారులకు అత్యుత్తమ ఆభరణాల సేకరణను అందుబాటులోకి తెచ్చినందుకు సంస్థను అభినందించారు.

# తెలంగాణ రాష్ట్రప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం(బడి చౌడి) రాష్ట్ర కౌన్సిల్ సమావేశం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది.ఏర్పడిన నూతన కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవాన్నినిర్వహించారు. అధ్యక్షులుగా పి.వెంకటరెడ్డి ,ప్రధానకార్యదర్శిగా ఎంసీ లింగన్న,పి.పహ్లాద్‌రావు కోశాధికారి, అసోసియేట్ ప్రసిడెంట్ ఆర్.సీతారామయ్య, ఉపాధ్యక్షులుగా జి.శ్రీనివాసరెడ్డి, ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి, కే.యుగంధర్‌రెడ్డి, ఎస్.జగదీశ్ చంద్ర, ఎం.శంకర్‌రెడ్డి బి.భాగ్యలక్ష్మి ,కార్యదర్శిగా డి.వెంకటేశ్వరు ్ల , జీవీ మనోహర్‌కుమార్, ఏ.లక్ష్మీనర్సింహారావు, పి.శ్యాంరావు,ఏబీ విజలక్ష్మిలు ఎన్నికయ్యారు. ప్రచార కార్యదర్శి ఎం.హన్మంత్‌రెడ్డి ఎన్నికయ్యారు.మొత్తం 25మందిని రాష్ట్ర కమిటీగా ప్రకటించారు. వీరిని ఘనంగా సత్కరించారు. 2023-2026లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తీసుకున్న నిర్ణయాలు, అభివృద్ధిని నాటి రాష్ట్రప్రధ్ధనకార్యదర్శి చిల్వేరి చంద్రశేఖర్ ఈ కౌన్సిల్లో నివేదిక సమర్పించారు. కొత్త కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ రిటైర్డు ఉద్యోగుల సంఘం డిమాండ్ల సాధనకు అంకితమయి వాటి సాధనకు కృషిచేస్తామన్నారు.

# ఐక్యరాజ్యసమితిలో శ్రీధర్ పెద్దిరెడ్డికి 'ఇంటర్నేషనల్ పీస్ కాన్‌క్లేవ్' అవార్డు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఫౌండర్, సీఈఓ శ్రీధర్ పెద్దిరెడ్డికి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గౌరవం లభించింది. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు 'ఇంటర్నేషనల్ పీస్ కాన్‌క్లేవ్' అవార్డును ఐక్యరాజ్యసమితి గ్లోబల్ పీస్ కౌన్సిల్ ప్రదానం చేసింది.చిన్న పట్టణాలు, వెనుకబడిన ప్రాంతాలకు నాణ్యమైన క్యాన్సర్ వైద్య సేవలను చేరువ చేయడంలో శ్రీధర్ పెద్దిరెడ్డి చేసిన విశేష కృషికి గానూ ఈ గుర్తింపు లభించింది. ఆయన నాయకత్వంలో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ 600 పడకల అత్యాధునిక కేంద్రంగా అభివృద్ధి చెందగా, ఒమేగా హాస్పిటల్స్ ద్వారా పలుచోట్ల టైర్-2, టైర్-3 నగరాల్లో క్యాన్సర్ సేవలు విస్తరించాయి. ఈ సందర్భంగా శ్రీధర్ పెద్దిరెడ్డి మాట్లాడుతూ, ఈ గౌరవం తమ వైద్య బృందాల కృషికి గుర్తింపని, ప్రతి రోగికి అందుబాటులో ప్రపంచ స్థాయి చికిత్స అందించడమే తమ లక్ష్యమని తెలిపారు



# చిటికి లూమ్స్ షోరూమ్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్; తెలంగాణ చేనేత కళా వైభవాన్ని ఆధునిక డిజైన్లతో మేళవిస్తూ మణికొండలో ఏర్పాటు చేసిన 'చిటికి లూమ్స్' నూతన షోరూమ్ ను ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ఘనంగా ప్రారంభించారు. ఈ సంస్థ అధినేత్రి వైష్ణవి నిఫ్ట్ విద్యార్థిని కావడం, ప్రధానమంత్రి 'లఖ్ పతి దీదీ' ప్రోగ్రాం కింద శిక్షణ పొందడం గొప్ప విషయమని కొనియాడారు. మగ్గం మీద పని చేసే కష్టాన్ని, ఆ కళను కస్టమర్లు నేరుగా చూసి అర్థం చేసుకున్నప్పుడే చేనేత ఉత్పత్తులకు నిజమైన విలువ పెరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా చేనేత అభివృద్ధి కమిషనర్ డాక్టర్ ఎస్. అరుణ్ కుమార్ మాట్లాడుతూ, చేనేత రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువతరం కొత్త టెక్నాలజీ, ఆధునిక ఆలోచనలతో ఈ రంగంలోకి ముందుకు వస్తేనే చేనేత కళకు భవిష్యత్తు ఉంటుందని, ముఖ్యంగా చేనేత కమ్యూనిటీ నుంచి యువత బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ షోరూమ్ లో ఇక్కత్, గద్వాల్, కంచి, ధర్మవరం వంటి ప్రముఖ దక్షిణాది పట్టు వస్త్రాలు ఒకే చోట లభించడం అభినందనీయమని అతిథులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండ్ఫేమ్ సీఈఓ, విజువల్ ఆర్టిస్ట్, స్కిల్స్ ట్రైనర్, సినీ నటి గీతా దాస్యం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వారాసిగూడ నూతన సిఐ రాజేందర్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి సాయిప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: వారాసిగూడ పోలీస్ స్టేషన్ నూతన ఠాణ అధికారిగా నియమితులైన రాజేందర్ గౌడ్‌ను బౌద్ధనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్ బృందం మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ తరుపున శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. డివిజన్లో పార్టీ పరంగా మాయొక్క సహకారం ఉంటుందని సాయి ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఇన్స్‌పెక్టర్ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటామని మీ దృష్టికి వచ్చిన సమస్యలను తెలిపిన వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, చైతన్య, ఓం ప్రకాష్, జయంత్, ప్రమోద్, సాయినాథ్, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

**కాలనీలలో పెండింగ్ వర్క్స్ పూర్తి చేయాలి : మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వినాయక్ నగర్ డివిజన్ లోని వివిధ కాలనీలలోని పెండింగ్ వర్క్స్ త్వరగా పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరా రు. గురువారం ఆమె, స్థానికుల అభ్యర్థన మేరకు పలు కాలనీలలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక్ నగర్ లైన్ నెంబర్ 17 లో డ్రైనేజీ పనులు పూర్తి చేయక పోవడం వల్ల రోడ్ నిర్మాణం నిలిచిపోయిందన్నారు. అలాగే రేణుకానగర్ లో బాక్స్ డ్రైన్ పనులు పూర్తి అయినాక వాటర్ లైన్ వర్క్స్ చాలా రోజులుగా పెండిం గ్ లో ఉందన్నారు. వెంటనే ఆమె, సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ పనులు త్వరగా పూర్తిచేయాలి అని ఆమె కోరారు. అనంతరం జేకే కాలనీలో పర్యటించిన ఆమె, ఇక్కడ ఇటీవల నూతనంగా చేపట్టిన రోడ్ పనులను పరిశీలించారు.ఈ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రా క్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, సాయి సురేష్, జగదీష్ చారీ, కాలనీ వాసులు పాల్గొన్నారు

# మధుమేహం ఊబకాయానికి చవకైన చికిత్స దిశగా జైడస్ కీలక ముందడుగు

zydus
Dedicated To Life

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశంలో వేగంగా పెరుగుతున్న మధుమేహం, ఊబ కాయం సమస్య లను ఎదుర్కొనే దిశగా ప్రముఖ ఔషధ సంస్థ జైడస్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ కీలక నిర్ణయం తీసుకుంది. సెమాగ్లూటైడ్ పేటెంట్ గడువు ముగిసిన రోజే ఈ ఇంజెక్షన్‌ను భారత మార్కెట్లో ప్రవేశపెట్టాలని సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. టైప్--2 మధుమేహం, ఊబకాయం చికిత్స కోసం సెమాగ్లిన్, మాషెమా, ఆల్టర్మ్ అనే బ్రాండ్ పేర్లతో ఈ ఔషధాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. తయారీ, విక్రయాలకు అవసరమైన ఔషధ నియంత్రణాధికారుల అనుమతులు ఇప్పటికే లభించాయి.జైడస్ అభివృద్ధి చేసిన ఈ ఔషధం 15 మిల్లీగ్రామ్/3 మిల్లీలీటర్ల ప్రీఫిల్డ్ కార్ట్రిడ్జ్ రూపంలో, ప్రత్యేక రీయూజబుల్ పెన్‌తో మార్కెట్లోకి రానుంది. ఒకే పెన్ ద్వారా అవసరానికి అనుగుణంగా మోతాదును సర్దుబాటు చేసుకునే సౌకర్యం ఇందులో ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఇప్పటివరకు వేర్వేరు మోతాదులకు వేర్వేరు పెన్లు ఉపయోగించాల్సిన పరిస్థితికి ముగింపు పలుకుతూ, ఈ కొత్త విధానం రోగులకు సౌలభ్యం, ఖర్చు తగ్గింపును అందించనుంది. చికిత్సను క్రమంగా కొనసాగించడంలో ఇది సహాయకారిగా ఉంటుందని వైద్య వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శర్విల్ పటేల్ మాట్లాడుతూ, ఇది రోగి కేంద్రిత ఆవిష్కరణల దిశగా తీసుకున్న కీలక అడుగని తెలిపారు. చికిత్సను మరింత సరళతరం చేసి, దీర్ఘకాలికంగా మెరుగైన ఆరోగ్య ఫలితాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన, అందుబాటు ధరల చికిత్సను అందించడంలో జైడస్ ఎప్పటికీ ముందుంటుందని స్పష్టం చేశారు.దేశంలో మధుమేహంతో సుమారు ఎనిమిది కోట్ల తొంభై లక్షల మంది పెద్దలు బాధపడుతున్నట్లు అంతర్జాతీయ డయాబెటిస్ సమాఖ్య గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అలాగే ఊబకాయం శాతం మహిళలు, పురుషులు రెండింటిలోనూ గణనీయంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో జీఎల్‌పీ--1 ఆధారిత సెమాగ్లూటైడ్ చికిత్స ప్రజారోగ్య సమస్యల నివారణలో కీలక పాత్ర పోషించనుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## ఏకగ్రీవంగా పెన్షనర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికబాధ్యతల స్వీకరించిన పేరి వెంకట్ రెడ్డి , ఎంసీ లింగన్న ,బీ. ప్రహ్లాద్ రావు ప్రభృతులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గత రెండేళ్లుగా ఉద్యోగులు పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వం పెండింగ్ లోనే పెట్టిందని, ఇక ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని ఉద్యోగ సంఘాల జేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్ , సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యంగా నగదు రహిత వైద్యం సహా మా డిమాండ్లన్నీ నెరవేర్చాల్సిందేనని ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ హెచ్చరించింది. గురువారం నాడు పెన్షనర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక , ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం నాడు బాగ్‌లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్ నూతన కార్యవర్గాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో రెండేళ్లలోనే నగదు రహిత వైద్య సేవలు అందక ఇప్పటి వరకు 61 మంది పెన్షనర్లు మృతి చెందారని, ఈ నేపథ్యంలో నగదు రహిత వైద్యం అతి త్వరలోనే అందేలా చూడాలని త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తామని వెల్లడించారు. నగదు రహిత వైద్య సదుపాయ పథకము ప్రభుత్వం త్వరగానే అమలు చేసేలా చూస్తామన్నారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్నటువంటి డిఏ, డిఆర్ లను మరియు పిఆర్సి వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఏడాది మార్చి 25 న కేంద్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి ఆర్థిక సంస్కరణ బిల్లులో యావన్మంది దేశంలోని పెన్షనర్లకు ముప్పు వాటిల్లనుందని, ఆ సమస్యను తిప్పి కొట్టే విధంగా ఉద్యోగులు, పెన్షనర్లు ఉద్యమించాల్సిన అవసరం ఉందని మారం జగదీశ్వర్ పిలుపు నిచ్చారు. ఈ నేపథ్యంలో ఏడాదిగా దీనిని వ్యతిరేకిస్తు వస్తున్న కేంద్రం పెడచెవిన పెడుతున్న నేపథ్యంలో వచ్చే మార్చి 25 ను పెన్షనర్ల ద్రోహి దినంగా పాటించేందుకు ఇప్పటి నుంచే ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని మారం జగదీశ్వర్ అన్నారు. ఈ ఆందోళన కార్యక్రమం కూడా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాల్లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి జిల్లా కలెక్టర్లు ఆర్డీవో, తాసిల్దార్ లవిధులను అడ్డుకుందామని పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ నిరసన తెగ తగిలేలా ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని ఆయన హితవు పలికారు.నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నికకాగా , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం బడి చౌడీ హైదరాబాద్ రాష్ట్ర కార్యవర్గం మూడు సంవత్సరాల కాల పరిమితికి గురువారం నాడు ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా పెన్షనర్ రామలింగం వ్యవహరించగా 33 జిల్లాల పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరైనారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పేరి వెంకట్ రెడ్డి ని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంసీ లింగన్న ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పెన్షనర్ల సంఘం తాజా మాజీ రాష్ట్ర అధ్యక్షుడు జి, గంగాధర్ తెలిపారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించి గురువారం నాడు నూతన రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం నిర్వహించామని, ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావుతో పాటు 33 జిల్లాల పెన్షనర్లు హాజరయ్యారని మాజీ అధ్యక్షుడు మాజీ రాష్ట్ర అధ్యక్షుడు జి, గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత రాష్ట్ర పెన్షనర్ల సమాఖ్య (న్యూఢిల్లీ ) సెక్రటరీ జనరల్ డి సుధాకర్ , వైస్ ఛైర్మన్ జి దామోదర్ రెడ్డి , మహిళా కన్వీనర్ ఉమా రెడ్డి , మాజీ శాసనమండలి సభ్యులు బి మోహన్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కొత్త టీం ఇదే...టీఎస్‌జీఆర్‌ఈఏ రాష్ట్ర అధ్యక్షుడిగా పేరి వెంకట్ రెడ్డి , స్టేట్ జనరల్ సెక్రటరీగా ఎంసీ లింగన్న, ఫైనాన్స్ సెక్రటరీ (హెడ్‌క్వార్టర్) బీ. ప్రహ్లాద్ రావు, స్టేట్ అసోసియేట్ ప్రసిడెంట్ గా ఆర్. సీతారామయ్య, స్టేట్ వైస్ ప్రసిడెంట్లుగా జీ. శ్రీనివాస్ రెడ్డి, ఎన్. విష్ణువర్ధన్ రెడ్డి, కే.యుగంధర్ రెడ్డి తదితరులు ఎంపిక అయ్యారు.

# భారత్‌ను 'ప్రొడక్ట్ నేషన్'గా తీర్చిదిద్దే దిశగా ఐఇఎస్‌ఎ విజన్ సమ్మిట్ 2026




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారత ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగానికి అగ్రగామి సంస్థ అయిన ఇండియా ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ విజన్ సమ్మిట్ 2026 ఘనంగా ప్రారంభమైంది. బెంగళూరులోని లీలా భారతీయ సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో ఫిబ్రవరి 25న ప్రారంభమైన ఈ రెండు రోజుల సదస్సు పరిశ్రమ, ప్రభుత్వం, విద్యా రంగాల ప్రతినిధులతో కళకళలాడింది. "డిజైన్ నుంచి తయారీ వరకు: ఉత్పత్తి, ఉత్పాదన, నైపుణ్యాల సమన్వయం" అనే థీమ్‌తో భారత్‌ను 'ప్రోడక్ట్ నేషన్'గా ఎదగించే లక్ష్యాన్ని ఈ సమ్మిట్ స్పష్టంగా ప్రతిబింబించింది.ప్రారంభ సమావేశంలో ఇండియా సెమీకండక్టర్ మిషన్ సీఈఓ అమితేష్ కుమార్ సిన్హా, వాణిజ్య మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ మణీష్ చద్దా, నీలిట్ డైరెక్టర్ జనరల్ డా. ఎం.ఎం. త్రిపాఠి, కర్ణాటక ఐటీ–బీటీ శాఖ డైరెక్టర్ రాహుల్ శరణప్ప తదితరులు ప్రసంగించారు. సెమీకండక్టర్ డిజైన్ రంగంలో భారత్ ఇప్పటికే ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిందని, ఇక దేశీయ తయారీ, ప్యాకేజింగ్, నైపుణ్యాభివృద్ధిలో పూర్తి విలువ శృంఖల సాధించాల్సిన అవసరం ఉందని వక్తలు తెలిపారు. ప్రభుత్వ విధానాలు, పరిశ్రమ భాగస్వామ్యాల వల్ల ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం వేగంగా విస్తరిస్తోందని పేర్కొన్నారు. సెమీ అధ్యక్షుడు అశోక్ చందక్ మాట్లాడుతూ, డిజైన్ నుంచి తయారీ వరకు సమగ్ర దృష్టితో ముందుకు సాగడమే దేశ భవిష్యత్తుకు కీలకమన్నారు. ఈ సమ్మిట్ పరిశ్రమ, ప్రభుత్వం, విద్యా సంస్థలు ఒకే వేదికపై కలిసి ఆలోచించే 'జాతీయ సమన్వయ వేదిక'గా మారిందని సెమీ చైర్‌పర్సన్ రుచిర్ దీక్షిత్ తెలిపారు. ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తోందని, కృత్రిమ మేధస్సు, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్‌తో ఈ రంగం మరింత బలోపేతం అవుతుందని సెమీ అధ్యక్షుడు అజిత్ మనోచా పేర్కొన్నారు.ఈ సమ్మిట్‌లో మరో ముఖ్య పరిణామంగా సెమీ ఆధ్వర్యంలో ఇండియన్ డిజైన్, సెమీకండక్టర్స్, ప్యాకేజింగ్ అండ్ సిస్టమ్స్ అనే ప్రత్యేక విభాగం ఏర్పాటు ప్రకటించారు. ఈ విభాగానికి డా. ప్రొఫెసర్ రావు తుమ్మల సీఈఓగా నియమితులయ్యారు. అలాగే, దేశవ్యాప్తంగా వందలాది యువ ఇంజినీర్లు పాల్గొన్న డీప్‌టెక్ హ్యాకథాన్ గ్రాండ్ ఫినాలే, టెక్నోవేషన్ అవార్డ్స్, స్టార్టప్ జోన్, స్కిల్లింగ్ వర్క్‌షాప్‌లు సమ్మిట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తొలి రోజే వెయ్యికి పైగా ప్రతినిధులు హాజరవడం ఈ సదస్సు ప్రాముఖ్యతను చాటింది.

## ఖాజాగూడలో పేజ్ 3 సెలూన్ 32వ లగ్జరీ అవుట్‌లెట్ ప్రారంభం



తెలంగాణ బ్యూరో ప్రతినిది: దేశంలోని ప్రముఖ ప్రీమియం సెలూన్ బ్రాండ్‌లలో ఒకటైన పేజ్– 3 సెలూన్ హైదరాబాద్‌లోని ఖాజాగూడలో తన 32వ లగ్జరీ అవుట్‌లెట్‌ను సెలూన్ సీఈఓ షణ్ముగ కుమార్, ఫ్రాంచైజ్ భాగస్వాములు వంశీ, శ్రీకాంత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌ఫ్లుయెన్సర్లు, విశిష్ట అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఈఓ షణ్ముగ కుమార్ మాట్లాడుతూ, "పేజ్ 3 సెలూన్ ఆవిష్కరణ, స్థిరత్వం, కస్టమర్లకు నాణ్యమైన సేవలను అందించడంతో పాటు ప్రీమియం సేవల అనుభావాలను పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'కస్టమర్ ఫస్ట్ కార్డ్'ను కూడా ఆవిష్కరించారు. విలువైన క్లయింట్లకు ప్రత్యేక ప్రయోజనాలు, రివార్డులు అందించేందుకు రూపొందించిన ఈ లాయల్టీ కార్యక్రమం వినియోగదారులకు అదనపు ప్రయోజనాలను అందించనుంది. ప్రారంభోత్సవ సందర్భంగా ఇన్‌ఫ్లుయెన్సర్ మీట్–అప్ నిర్వహించి, బ్యూటీ పరిశ్రమలో అభివృద్ధి చెందుతున్న ధోరణులు, సెలూన్‌లలో సాంకేతికత వినియోగం, క్లయింట్ వ్యక్తిగతీకరణ, ప్రీమియం గ్రూమింగ్ భవిష్యత్తు వంటి అంశాలపై చర్చించారు. ఖాజాగూడ అవుట్‌లెట్‌లో విలాసవంతమైన ఇంటీరియర్స్, అంతర్జాతీయ ప్రమాణాల పద్ధతులు, ఆధునిక చికిత్సలు, జుట్టుచర్మంగోర్లుమేకప్ సేవలలో వ్యక్తిగతమైన సంరక్షణ అందుబాటులో ఉంటాయి. ఈ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని సేవలపై ఫ్లాట్ 25 శాతం తగ్గింపు,ః కెరాటిన్/హెయిర్ బొటాక్స్ సేవలు రూ.7,999కే అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పేజ్ 3 సెలూన్ దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న లగ్జరీ సెలూన్ బ్రాండ్‌గా తన స్థానాన్ని మరింత బలపరుచుకుందని వెల్లడించారు.

## 'సమానత్వ మార్గదర్శకాలను అమలు చేయాలి'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః యూజీసీ కుల వ్యతిరేక సమానత్వపు మార్గదర్శకాలు వెంటనే అమలు చేయాలని ఎస్‌ఎఫ్ఐ రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశం ఎస్వీకే, బాగ్‌లింగంపల్లి లో నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.మమత అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.డి.కిరణ్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.కిరణ్, తెలంగాణప్రజాసాంస్కృతిక కేంద్రం గౌరవాధ్యక్షులు జి.రాములు, నేతలు టి.నాగరాజు, డా.గ్యారరమేశ్(ఏఐఎస్ఎఫ్), వి.మహేశ్, నాగరాజు, గోపాల్, పవన్, అశోక్‌రెడ్డి,జే.రమేశ్‌లు –విద్యార్థిసంఘాల నేతలు పాల్గొన్నారు.

## చిన్నారి హత్యకు కారణమైన వారికి కఠినంగా శిక్షించాలి

### బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ అధ్యక్షులు ఎడ్ల ఉదయ్

కందుకూరు, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 26): నాగర్‌కర్నూలు మండలం కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసికందు మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ అధ్యక్షులు ఎడ్ల ఉదయ్ డిమాండ్ చేవారు. చిన్నారి మృతికి నిరసనగా గురువారం మండలంలోని కందుకూరులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు ఎక్కడ జరిగిన ఊరుకునేది లేదని, దీనికి జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య,రజకసంఘం జిల్లా నాయకులు మల్లేష్, నాయయులు కందడి శ్రీరామ్,డివెప్పీ మండల నాయకులు చెన్నకేశవ్,సీఐటీయు నాయకులు రాయికంటి శేఖర్, బీఆర్ఎస్ యూత్ నాయకులు లక్ష్మణ్,సత్తయ్య, అచ్చయ్య, సిద్దు,శ్రీకాంత్, రాజులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు వెంటనే విడుదల చేయాలి

### బీఆర్ఎస్ నియోజకవర్గం కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 26): పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహలకు అండగా నిలిచే కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను వెంటనే చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కల్యాణ లక్ష్మీ చెక్కులను విడదల చేయాలని, రైతులకు యూరియా కొరత నివారించాలని కోరుతూ కందుకూరు రెవెన్యూ డివిజన్ ముందు ధర్నా నిర్వహించిన ప్రభుత్వంలో స్పందన లేదని విమర్శించారు. రైతులకు సకాలంలో ఎరువులు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, మొక్కజొన్న రైతులకు ఇప్పటి వరకు డబ్బులు అందలేదని ఆవేదన చెందారు.ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# హస్తినాపురంలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలు

● బంజారా లు అన్ని రంగాలలో ఎదగాలి - మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ ● దామాషా ప్రకారం లంబాడీలను ప్రభుత్వాలు గుర్తించాలి- ఎమ్మెల్సీ శంకర్ నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం లోని హస్తినాపురం లో గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలు గురువారం రోజున కాటన్ పార్వతమ్మ పార్క్ హస్తినాపురం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎంపీ రవీంద్రా నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బంజారా లు విద్య ఉద్యోగ అవకాశాలు లభించక అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సేవాలాల్ మహారాజ్ చూపిన బాటలో నడుస్తూ ప్రతి ఒక్కరూ చైతన్యవంతమై దామాషా ప్రకారం లంబాడీలు తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదిగేందుకు ముందుకు సాగాలని అన్నారు. గిరిజన సంక్షేమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు మరియు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మెగావత్ గణేష్ నాయక్ సేవాలాల్ మహారాజ్ గురించి మాట్లాడుతూ సేవాలాల్ బంజారాలను వ్యాపార పరంగా బంజారాల ప్రజలకు హితబోధన చేస్తూ వ్యవసాయం పశుపోషణ ఉప్పు జొన్నలు రవాణా చేస్తూ వ్యాపారం చేస్తూ అహింస జవహింస చేయరాదని సత్యం ధర్మం వైపు నడవాలని బంజారాల జాతి ప్రజలకు దశా దిశను సూచించారని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుడ్డ సత్యనారాయణ, నేలపాటి రామారావు కర్మంఘాట్ ధ్యానాంజనేయ ఆలయ



డైరెక్టర్లు కంచర్ల కవిత, పూల నాగరాజు , బంజారా జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జర్పుల శివ నాయక్ గారు , ఆహ్వాన కమిటీ సభ్యులు జానకిరామ్ నాయక్ దంజీలాల్ నాయక్ ,పాండు నాయక్ ,వస్త్రం నాయక్ , ఎస్టీ సెల్ ఎల్బీనగర్ అధ్యక్షుడు రమేష్ నాయక్ , కృష్ణ నాయక్ , కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పి గణేష్ రెడ్డి ,వీరన్న నాయక్ , దేరంగుల కృష్ణ. శ్రీనివాసు మరియు ఇతర బంజారా సంఘ అధ్యక్షులు సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# టిజివో హైదరాబాద్ జిల్లా మహిళా విభాగం మహిళా దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: హైదరాబాద్ లలిల్లా కలెక్టరేట్‌లో టిజివో హైదరాబాద్ జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సం వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి లాంఛనంగా ఆవిష్కరించారు. మార్చి,6వ తేది,7వ తేది,8వ తేదిన ఏల్.బి. స్టేడియంలో ఈ కార్యక్రమాన్ని భారీ ఏత్తున నిర్వహిస్తున్నట్లు మహిళా అధ్యక్షురాలు ఏంజుల రెడ్డి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్,జిల్లా కార్యదర్శి ఏం.ఏ.ఖాదర్,డా. సునీత జోషి,డా. అమరావతి, డా. సుజాత, చంద్రజ్యోతి, సరస్వతి పూనమ్,స్వప్న,జె. రాజ్యం,నాగమల్లేశ్వరి,పద్మజ, ఎం.బి. వెంకటరమణ,విద్యాసాగర్, ఆశన్న,డా. సురేందర్, కోటాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనాలని జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కోరారు.

# వైభవంగా సంజీవ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



గాజులరామారం మేజర్ న్యూస్ : 125 గాజుల రామారం డివిజన్ పి.పి.నగర్ లో నూతనంగా నిర్మించిన సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభన మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలను తొలగిస్తూ అభయానిచ్చే దైవం ఆంజనేయస్వామి ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలన్నారు. దేవాలయ నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేయడానికి కృషి చేసిన ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్ రావు, పి.శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్, వివేక్, వెంకట్ రెడ్డి, భీమేశ్వర్ రావు, బాబా, నాయుడుస్ శ్రవణ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, దూలప్ప, ఆంజనేయులు, బోయిని మహేష్, రాములు గౌడ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దండుగుల నవీన్, శ్రవణ్, సయ్యద్ రంజాన్, ప్రసాద్, శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవారి 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీవారి పంచదశ 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలను తొలగిస్తూ కొలిచిన వారి కొంగు బంగారంగా నిలుస్తున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తిరుమల రావు, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కోశాధికారి రామాచారి, సభ్యులు ఎస్.వెంకటేశం, కొండా మురళి, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, స్థానిక నాయకులు నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, విజయ్ హరీష్, బాల మల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, ఆలయ పునః ప్రారంభోత్సవ వైభవం

సికింద్రాబాద్ మేజర్ న్యూస్: , జనరల్ బజార్‌లోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఈనెల 22వ తేదీన ప్రారంభమైన పునః ప్రతిష్ట మరియు మహాకుంభాభిషేక మహోత్సవాలు నేడు అత్యంత భక్తిశ్రద్ధలతో, వేదమంత్రాల సాక్షిగా ఘనంగా ముగిశాయి. ఐదు రోజుల పాటు జరిగిన ఈ విశేష పూజల్లో భాగంగా నేడు (ఫిబ్రవరి 26) నిర్వహించిన అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మరియు ఆలయ పునః ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాల్లో శ్రీమతి అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ గారు మరియు డివిజన్ నాయకులు పాల్గొన్నారు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా జరిగిన ప్రతిష్టాపన పూజల్లో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమెకు తీర్థ ప్రసాదాలు మరియు వేద ఆశీర్వచనం అందజేశారు. లోక కళ్యాణార్థం నిర్వహించిన ఈ మహోత్సవాల్లో దేవాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీ సోమానందం కుమార్, అధ్యక్షులు శ్రీ చందా బాలేందర్, కార్యదర్శి శ్రీ తంబి వెంకటేష్ గారు, కోశాధికారి శ్రీ మనసాని శరత్ బాబు, ప్రతిష్ట కమిటీ వైస్



చైర్మన్ శ్రీ గంగిశెట్టి సూర్య ప్రకాష్, మరియు కమిటీ సభ్యులు శ్రీ కోవూరి వెంకటేష్, శ్రీ నార్ల దీపక్, శ్రీ పబ్బం ప్రకాష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# ఆలయం ఎదుట షెడ్డు పనులకు పి విజయ రెడ్డి శుభారంభం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్ పంజాగుట్ట దుర్గా నగర్ కాలనీలో, శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా చేపట్టనున్న షెడ్డు పనులకు శుభారంభం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి విజయ రెడ్డి హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఆలయ పరిసరాల అభివృద్ధి దిశగా చేపట్టిన ఈ చర్యతో భక్తులు, స్థానికుల సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆలయం ఎదుట షెడ్డు ఏర్పాటుతో భక్తులకు వర్షం, ఎండల నుంచి రక్షణ కలుగుతుందని తెలిపారు. కాలనీలో సామూహిక కార్యక్రమాలు నిర్వహించేందుకు కూడా ఈ వసతి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్న ప్రజాప్రతినిధుల కృషి అభినందనీయమని వారు అన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు, ఆలయ కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం ఉండటం సంతోషకరమని, ఇలాంటి కార్యక్రమాలు సమాజ ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని నాయకులు అభిప్రాయపడ్డారు. ఖైరతాబాద్ డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పి విజయ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# క్రిప్టోల్లో తెలివిగా ఇన్వెస్ట్ చేస్తున్న తెలుగు ప్రజలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ :తెలుగు రాష్ట్రాల్లో క్రిప్టోకరెన్సీ పెట్టుబడుల ధోరణిపై ప్రముఖ క్రిప్టో ఎక్స్ఛేంజ్ సంస్థ గియోటస్ విడుదల చేసిన 2025 వార్షిక నివేదిక ఆసక్తికర అంశాలను వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో క్రిప్టో అడాప్షన్ అనేది వేగంగా లాభాలు గడించాలనే ఆరాటంతో కాకుండా, సంయమనంతో కూడిన వ్యూహాత్మక దృక్పథంతో సాగుతోందని నివేదిక స్పష్టం చేసింది. కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డేటాను పోల్చి చూస్తే, తెలుగు రాష్ట్రాలు ఇతర దక్షిణాది రాష్ట్రాలకంటే భిన్నమైన దారిలో ముందుకు సాగుతున్నట్లు తేలింది. ముఖ్యంగా ఇక్కడి ఇన్వెస్టర్లు తక్కువ రిస్క్ తీసుకుంటూ, దీర్ఘకాలిక ప్రయోజనాలపై దృష్టి సారిస్తున్నారని పేర్కొంది.దక్షిణ భారతదేశం మొత్తం క్రిప్టో ట్రేడర్లలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కలిపి సుమారు 16.9 శాతం వాటా కలిగి ఉన్నప్పటికీ, మొత్తం ట్రేడింగ్ వాల్యూమ్‌లో వీటి వాటా కేవలం 11.8 శాతమే కావడం గమనార్హం. దీన్ని బట్టి తెలుగు రాష్ట్రాల్లో ట్రేడర్లు తరచుగా ట్రేడింగ్ చేయకుండా, చిన్న మొత్తాల్లో పెట్టుబడులు పెట్టుతూ స్థిరంగా ముందుకు సాగుతున్నారని అర్థమవుతోంది. అత్యధిక యాక్టివిటీ ఉన్న తమిళనాడు వంటి మార్కెట్లతో పోలిస్తే, ఏపీ తెలంగాణల్లో ఒడిదుడుకులు తక్కువగా ఉండటం ఒక ఆరోగ్యకర మార్కెట్ లక్షణంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే, ఇది నమ్మకంతో కూడిన 'మెచ్యూర్డ్ మార్కెట్'గా ఎదుగుతున్నట్లు నివేదిక పేర్కొంది. ఇక్కడి ఇన్వెస్టర్లలో 21.7 శాతం మంది 'హోడల్' విధానాన్ని అనుసరిస్తున్నారు. అంటే వారు కొనుగోలు చేసిన క్రిప్టో అసెట్స్‌ను వెంటనే విక్రయించకుండా, దీర్ఘకాలం పాటు నిల్వ ఉంచుకుంటున్నారు. దక్షిణ భారతదేశంలోని ఐదు ప్రధాన రాష్ట్రాల్లో ఈ ధోరణి ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికంగా ఉండటం విశేషం. ఇది డిజిటల్ అసెట్స్ విలువపై ఇక్కడి వినియోగదారులకు ఉన్న అవగాహనను, భవిష్యత్ దృష్టితో పొదుపు చేసే స్వభావాన్ని ప్రతిబింబిస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు తెలంగాణ ప్రొఫైల్ భిన్నంగా కనిపిస్తోంది. దక్షిణ భారతదేశంలో అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఉన్నప్పటికీ, క్రిప్టో ట్రేడర్ల సంఖ్య, తలసరి ట్రేడింగ్ వాల్యూమ్‌లో తెలంగాణ చివరి స్థానంలో నిలిచింది. ఆదాయం ఎక్కువైతేనే క్రిప్టో పెట్టుబడులు పెరుగుతాయన్న అంచనా ఇక్కడ తప్పని లెక్కలు సూచిస్తున్నాయి. తలసరి ఆదాయం, ట్రేడింగ్ వాల్యూమ్ మధ్య సంబంధం దాదాపు శూన్యమని నివేదిక వెల్లడించింది. దీనికి బదులుగా పట్టణీకరణ, డిజిటల్ కనెక్టివిటీ కీలక పాత్ర పోషిస్తున్నాయని తేలింది. ఈ నేపథ్యంలో విక్రమ్ సుబ్బరాజ్ మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల ఇన్వెస్టర్లు తొందరపడి పెట్టుబడులు పెట్టకుండా మార్కెట్‌ను లోతుగా అర్థం చేసుకుంటూ, క్రమంగా తమ భాగస్వామ్యాన్ని పెంచుకుంటున్నారని తెలిపారు. ఈ నిదానమైన ధోరణే భవిష్యత్తులో మరింత స్థిరమైన, సురక్షితమైన క్రిప్టో వాతావరణానికి పునాది వేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## విద్యార్థులందరు పరీక్ష హాల్‌లో ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి పరీక్షలను రాయాలి

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విద్యార్థులు మానసిక వత్తిడి, భయం వీడి ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలకు హాజరుకావాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం గన్‌ఫౌండ్రిలోని స్టాన్లీ బాలకల పాఠశాల ఆడిటోరియంలో విద్యాశాఖ, సంకల్ప్,ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షల సన్నద్ధతపై ప్రేరణాత్మక శిక్షణ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరితోకల్సి రాష్ట్ర మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విద్యార్థులు సంవత్సరంపాటు ఎంతో శ్రమతో చదవడం,ఉపాధ్యాయులు మంచి విద్యా బోధనను అందించడం జరిగిందని రాష్ట్ర మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడంతో విద్యార్థుల్లో మానసిక వత్తిడి,భయాందోళనలకు తగ్గుతుందని, మోటివేషన్ కార్యక్రమం ఏర్పాటు చేయడంపట్ల జిల్లా కలెక్టర్‌ను రాష్ట్ర మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు బిడియం,భయం, మానసిక ఒత్తిడి లేకుండా ఉండాలని,సంకల్ప్ ఫౌండేషన్ సహకారంతో మోటివేషన్ క్లాస్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు బిడియం,భయం, మానసిక వత్తితి లేకుండా ఉండాలని,సంకల్ప్ ఫౌండేషన్ సహకారంతో మోటివేషన్ క్లాస్‌లు ఏర్పాటుచేసి విద్యార్థులను భయం తొలగించడం ఎంతో అభినందనీయ మన్నారు. విద్యార్థులకు పదవ తరగతి జీవితంలో కీలక మెట్టులాంటిదని, మీ జీవితం పదవ తరగతి పరీక్షలపై ఆధారపడి ఉందని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు భయం వీడి చదివిన దానిని పరీక్షల్లో ప్రశాంతంగా సమాధానాలు రాయాలన్నారు. సివిల్స్‌కి వెళ్ళాలన్న పదవ తరగతి మార్కులు ఏన్ని వచ్చాయి అని ముందు అడగడం జరుగుతుందని,పదవ తరగతి సిలబస్ డిసెంబర్ మాసానికి పూర్తి చేయడంతో విద్యార్థులు రివిజన్‌పై ఏక్కువ దృష్టి పెట్టి పదో తరగతిలో మంచి ఫలితాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. సిలబస్ అనంతరం ప్రాక్టిస్ చాలా ముఖ్యమైందని, తాను,రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని వచ్చామని, దానికి మూలం చదువేనని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌళిక సదుపాయాలను ప్రభుత్వం కల్పించిందని, మోటివేషన్‌ద్వారా పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. పరీక్షల సమయంలో టి.వి.లు,స్నేహితులు,సిరియల్‌లకు దూరంగా ఉండాలని,పరీక్ష రోజుల్లో ముందు ప్రశ్నపత్రం బాగా చదవాలని, అప్పుడు ప్రశ్నపత్రంలో ముందుగా మీకు సులువుగా వచ్చే సమాధానాలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, యువ క్రీడాకారిణి నైనా జైస్వాల్, సంకల్ప్ ఫౌండేషన్ ప్రతినిధి రోజీ,మోటివేషన్ స్పీకర్స్, ప్రధానోపాధ్యాయులు,హైదరాబాద్ జిల్లాలోని పలు పాఠశాలల పదవ తరగతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

★ శ్రీ రంగనాయక స్వామి దేవాలయం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి, పురాతన ఆలయాల పునరుద్ధరణకు కట్టుబడి ఉందని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్, మామిడిపల్లి గ్రామంలో గల అతి పురాతనమైన రంగనాయక స్వామి దేవాలయం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో పురాతన దేవాలయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ హయాంలో ఆలయాల అభివృద్ధి వేగవంతమైందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం, దేవాదాయ శాఖ ద్వారా ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. నూతన పాలక వర్గ సభ్యులుగా ఆలయ చైర్మన్ ఆదిళ్ల సుజాత జంగయ్య, ఆదిళ్ల నరేందర్, పాలపు రాములు, వరికుప్పల శివకృష్ణ,పాత్లవత్ శాంతి లింబియా, దేవాదాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీశైలం గౌడ్, జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, నవీన్ గౌడ్, నందీశ్వర్, లక్ష్మీనారాయణ, రవి నాయక్, ప్రసాద్ నాయక్, సోమిని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## హెల్త్ కార్డులపై స్పష్టత ఇవ్వాలి

★ టీపీయూఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య




మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 26) : రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నప్పటికీ విధివిధానాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ( టీపీయూఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హెల్త్ కార్డుల అమలులో అనేక సందేహాలు నెలకొన్నాయని తెలిపారు. పీఆర్‌సీ అమలు చేసిన తర్వాతే ఉపాధ్యాయుల నుంచి కాంట్రిబ్యూషన్ స్వీకరించాలని, అప్పటివరకు మొత్తం భారాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చెల్లించాల్సిన వాటాను కూడా ఉద్యోగుల జీతంతో పాటు స్పష్టంగా చూపిస్తూ చెల్లించాలని కోరారు. హెల్త్ కార్డుల ద్వారా అన్ని రకాల వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉంటుందా? నగదు రహిత ఓపీ సౌకర్యం కల్పిస్తారా? ఈహెచ్ఎస్‌ను ఏ నెల నుంచి అమలు చేస్తారు? ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ ఒకే విధంగా 1.5 శాతం మినహాయింపు చేస్తారా? చేస్తే ఎప్పటి నుంచి ? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ మెడికల్ బిల్లులు, జీపీఎఫ్ లోన్లు సరెండర్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పీఆర్‌సీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదవ తరగతి పరీక్షల విధులు నిర్వహించే ఇన్విజిలేటర్ల రెమ్యునరేషన్ పెంచడంతో పాటు స్పాట్ డబ్బులను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోట్ల కాశిరావు, పూజారి రమేష్, రాష్ట్ర మీడియా కో కన్వీనర్ సత్తారి రాజిరెడ్డి, జిల్లా బాధ్యులు జిల్కపల్లి కరుణాకర్ రెడ్డి, పట్నం కృష్ణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు రావుల శివ కుమార్, దత్తాత్రేయ , చీర బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ కొంతం సబితా యుగేందర్ రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్( ఫిభ్రవరి 26): ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆపద్భాందవు సీఎం రిలీఫ్ పండ్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కొంతం సబితా యుగేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బాచుపల్లి గ్రామానికి చెందిన కత్తుల నర్సింహ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స చేయించుకున్నారు.స్థానిక సర్పంచ్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసకున్నారు.మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో సీఎం రిలీఫ్ పండ్ మంజూరు చేయడం జరిగింది. గురువారం లబ్ధిదారునికి సర్పంచ్ సబితా చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కృష్ణ, కాంగ్రెస్ నాయకులు రాజు, వై.రాఘవేందర్, ఎం.శ్రీశైలం,కె. వెంకటేష్,శంకరయ్య, నవీన్‌గౌడ్, పి.మహేందర్, రాజశేఖర్, ఏ.నగేష్ గౌడ్,పి.భాస్కర్,ఏ.లక్ష్మణ్, కె.శ్రీశైలం, గ్రామ పెద్దలు పి.నారాయణ ,ఏ.రామచంద్రయ్య, డి.లక్ష్మయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్దికి కృషి చేస్తా

వార్డు సభ్యులు పాపగల్ల మహేష్



కందుకూరు, మేజర్‌న్యూస్( ఫిభ్రవరి 26): వార్డు అభివృద్దే లక్ష్యంగా పని చేస్తానని వార్డు సభ్యులు పాపలగ్ల మహేష్ అన్నారు. పులిమామిడి గ్రామ పంచాయతికి మహేశ్వరం నియోజకవర్గం ప్రత్యేక చొరవతో 4 హైమాస్ లైట్స్ మంజూరు కావడం జరిగిందన్నారు. గ్రామ సర్పంచ్ రమేష్, ఉపసర్పంచ్ రాములు సహకారంలో ఎస్సీ కాలనీ అండర్ డ్రైనేజీ, మహిళా సంఘం భవనానికి చేపట్టడం జరుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్య అవుతూ వార్డును సమస్యలు లేకుండా తీర్చిదిద్దుతానని మహేష్ తెలిపారు.